క్లుప్తంగా

పర్యాటకులతో గుర్రంకొండ కళకళ



చారిత్రాత్మక గుర్రంకొండ కోటలో పర్యాటకుల సందడి నెలకొన్న దృశ్యాలు

గుర్రంకొండ : నూతన సంవత్సరం వేళ చారిత్రాత్మక గుర్రంకొండ కోట పర్యాటకులతో కిక్కిరిసి పోయింది. కోటలో సందడి నెలకొంది. ఉదయం నుంచి సాయంకాలం వరకు పెద్ద ఎత్తున పర్యాటకులు కోటకు చేరుకొని ప్రకృతిని ఆస్వాదించారు. పలువురు కొండపైకి ఎక్కి సాయంకాలం వరకు అక్కడే గడిపారు. రాయలసీమ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు కోటకు చేరుకొని విశేషాలను తిలకించారు. మండలంలోని తరిగొండలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, గుర్రంకొండలోని కోట వినాయకాంజి నేయస్వామి ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు ఆలయాలకు చేరుకొని స్వామివార్లకు ఘనంగా పూజలు నిర్వహించారు. పలువురు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఇంటి శుభ్రత.. ఆరోగ్యానికి భద్రత



రక్తపరీక్షలు నిర్వహిస్తున్న ఆరోగ్యసిబ్బంది

పీలేరు : ఇల్లు, వీధి, గ్రామం శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యానికి భద్రత ఉంటుందని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు. సోమవారం తలపుల పీహెచ్‌సి పరిధిలోని మేళ్లచెరువు పంచాయతీ మితులానగరం గ్రామంలో పర్యటించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. 9మందికి మలేరియా రాపిడ్ రక్తపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, మాత్రలు అందజేశారు. ఆహారం తీసుకునే ముందు సోపుతోకానీ, లిక్విడ్ ఆయిల్‌తో మాత్రమే చేతులు శుభ్రం చేసుకోవాలని, రాత్రి సమయంలో మస్కిటోకాయిల్స్ కాని, దోమతెరలు కాని వినియోగించాలని సూచించారు. సీహెచ్‌ఓ కుముధ, ఏఎన్‌యంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



శుభాకాంక్షలు తెలుపుతున్న హరీష్‌రెడ్డి

పీలేరు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు మంత్రి, ఎంపీతో పాటు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి గ్రామానికి ఉచిత బియ్యం అందించండి

కలకడ : యండియూ వాహనం ద్వారా ప్రతి గ్రామానికి వలంటీర్ ను అందుబాటులోకి తీసుకుని ఉచిత బియ్యం, నిత్యవసర సరుకులు అందించాలని సివిల్‌సప్లై తహసీల్దార్ ప్రదీప్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాలమేరకు మండలంలోని ప్రతి యండియూ ఆపరేటర్ ఉదయం 7-30 గంటల లోపు కార్డు దారులకు పంపిణీ చేయడం ప్రారంభించాలని రాత్రి 10-00గంటల వరకూ నెట్‌వర్క్ పని చేస్తుందని గుర్తు చేశారు. కార్డుదారులకు సకాలంలో నిత్యవసర సరుకులు అందించని యండియూ ఆపరేటర్ పై చర్యలు తప్పవని హెచ్చరించారు.

రక్తదానం



రక్తదానం చేస్తున్న వెల్‌విషర్స్ సభ్యులు

మదనపల్లె సిటీ : రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా ఆస్పత్రి బ్లడ్‌బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరాతమ్మ అన్నారు. స్థానిక జిల్లా ఆస్పత్రిలో నూతన ఆంగ్లసంవత్సరాది పురస్కరించుకుని వెల్‌విషర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 44 మంది రక్తదానం చేశారు. వారికి తిరుమల లడ్డూలను అందజేశారు. కార్యక్రమంలో వెల్‌విషర్స్ నిర్వాహకులు గిరీష్, సభ్యులు విజయ్, రెడ్డిశేషు, మురళీకృష్ణ, హరిబాబు, జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దేవా.. దీవించు..!

- ఆలయాల్లో విశేష పూజలు
- మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు
- భారీగా పాల్గొన్న భక్తజనం



మదనపల్లె సిటీ : శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి



వాల్మీకిపురం : ప్రత్యేక అలంకరణలో శ్రీ షిరిడిసాయి ఆలయం



కురబలకోట : భారీ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద భక్తుల సందడి



గుర్రంకొండ : భక్తుల రద్దీతో కిటకిటలాడుతున్న శ్రీ రెడ్డెమ్మతల్లి ఆలయం



గుర్రంకొండ: ప్రత్యేక అలంకారంలో భక్తులకుదర్శనమిచ్చిన శ్రీ రెడ్డెమ్మతల్లి

మదనపల్లె సిటీ : 'కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్నాం.. అవి నెరవేరాలి.. అంతా శుభం జరగాలి దీవించు దేవా'.. అంటూ భక్తజనం వేడుకున్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మదనపల్లె పట్టణంలోని బర్మావీధిలోని షిర్డిసాయిబాబా ఆలయంలో ప్రత్యేక అలంకరణ చేశారు. దేవళంవీధిలోని శ్రీ సోమేశ్వరస్వామి, ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామిని దర్శించుకున్నారు. నీరుగట్టువారిపల్లెలోని శివాలయంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. మంజునాథస్వామి, బసినికొండలోని వెంకటరమణస్వామి, బీటీ కాలేజీ మైదానం వద్దనున్న వరాల ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

రామసముద్రం : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీజనార్ధనస్వామి, వాలీశ్వరస్వామి, మారెమ్మ, గంగమ్మ, చంద్రశేఖర్‌స్వామి, కొందండరామాలయం, గుంతయంబాడిలోని శ్రీచౌడేశ్వరిదేవి, పుండరీశ్వరస్వామి, మూగవాడిలోని శ్రీపుండరీశ్వరస్వామి, బల్లసముద్రం కొండపై శ్రీవాలీశ్వరస్వామి, చెంబకూరు శ్రీగట్టువెంకటరమణస్వామి, మినికిలోని శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

నిమ్మనపల్లె : మండలంలోని శ్రీ నేలమల్లేశ్వరస్వామి ఆలయం, అక్కగార్లకుంట, నిమ్మనపల్లె తవళం షిరిడీసాయి ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

చర్చిలలో ప్రార్థనలు

మదనపల్లె సిటీ : స్థానిక జెసీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జేసీఎం చర్చి ఫాదర్, డివిజన్ సంఘ కాపరి రెవ.సునీల్‌వరకుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అన్ని శుభాలు జరగాలని కోరారు. భక్తిగీతాలు ఆలపించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందదజేశారు. కార్యక్రమంలో చర్చి కార్యదర్శి భక్తవత్సలం, కోశాధికారి ఆనంద్, క్రైస్తవులు పాల్గొన్నారు. ఆరోగ్యవరం మెడికల్ సెంటర్‌లోని చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నూతన సంవత్సర సందేశాన్ని వినిపించారు. సెయింట్‌లూక్, గుడిసివారిపల్లె, బెంగళూరు రోడ్డులోని ఆరోగ్యమాత చర్చి, కురవంకలోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

మల్లయ్యకొండపై..

తంబళ్లపల్లె : ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సరం సందర్భంగా తంబళ్లపల్లె మల్లయ్యకొండపై సోమవారం భక్తులతో కిటకిటలాడింది. శివ నామస్మరణతో మార్మోగింది. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు స్వామికి ప్రత్యేక అలంకరణతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గౌరమ్మగుట్టలో వెలసిన గౌరీ దేవికి పూజారి శేఖర్ ప్రత్యేక అలంకరణతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్లిరెడ్డి, ఈఓ రమణల ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా..

కురబలకోట : నూతన సంవత్సరాన్ని ఉత్సాహంగా.. ఉల్లాసంగా జరుపుకున్నారు. ఆలయాలకు భక్తులు పోటెత్తారు. అవరోధాలు తొలగాలని ఆశయాలు నెరవేరాలని కోరుకున్నారు. విహార యాత్రలో నయా జోష్ కన్పించింది. అర్ధరాత్రి నుంచే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పుకున్నారు. ముఖ్యంగా యువత హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేక పుట్టించింది. ఎన్నో తీపి గుర్తులు, చేదు అనుభవాల నడుమ 2023 చరిత్ర పుటల్లో కలసిపోయింది. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

రెడ్డెమ్మకొండ

గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన శ్రీ రెడ్డెమ్మతల్లి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. 2024 నూతన సంవత్సరం ప్రారంభరోజు కావడంతో కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలతో పాటు రాయలసీమ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తులకుఆలయంలో అన్నదానం నిర్వహించారు. మండలంలోని తరిగొండలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది.

కిటకిటలాడిన ఆలయాలు

వాల్మీకిపురం : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక శ్రీ పట్టాభిరామాలయం, షిర్డీసాయిబాబా ఆలయం, నల్లవీర గంగాభవాని ఆలయం, పాలిమేరలోని కార్యసిద్ధ అభయాంజనేయస్వామి ఆలయం, చింతపర్తి శ్రీ గుంటి గంగమ్మ ఆలయం, మంచూరులోని శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయం తదితర ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి స్థానిక పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం అర్ధరాత్రి బాస్కెట్ బాల్ క్రీడ ఆడుతూ నూతన సంవత్సరంకు స్వాగతం పలికారు.

కలికిరి : ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని సోమవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కలికిరిలో వెలసిన గ్రామదేవత ఎల్లమ్మ ఆలయంలో ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, అభిషేకం, ప్రత్యేక పూజల అనంతరం విశేష అలంకరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త అశోక్ రెడ్డి, నిర్వాహకులు మధుసూదన్‌రెడ్డి, సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో చెన్నకేశవ స్వామి

మండలంలోని గుండ్లూరులో వెలసిన చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని చెన్నకేశవస్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ నిర్వాహకుడు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం చేశారు.

కలకడ : కలకడ శ్రీకామాక్షిసమేత సిద్దేశ్వరస్వామి, చౌడేశ్వరిదేవి, పాతకోశివాలయం, అగ్రహారం శివాలయం, కోన, గుడిబండ, కదిరాయచెర్వు, కె.బాటవారిపల్లె గ్రామాలలో శ్రీచౌడేశ్వరిదేవి, గోపాలపురంలో శ్రీసాయి సన్నిదిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలకు హాజరైన భక్తులకు ఆలయకమిటీసభ్యులు తీర్థప్రసాదాలను అందజేశారు.

నియోజకవర్గ అభివృద్ధిని ప్రజలకు తెలియజేద్దాం

ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని సత్కరిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమాపతి

బి.కొత్తకోట : తంబళ్లపల్లె నియోజకవర్గంలో ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేద్దామని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యేని కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా మండలాలకు చెందిన నాయకులతో వేర్వేరుగా ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఇకపై పార్టీకి చెందిన ప్రతిప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవుల్లోని నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని సూచించారు. నియోజకవర్గంలో నాలుగేళ్లలో చేపట్టిన అభివృద్ధి, జరుగుతున్న అభివృద్ధి పనులు గతంలో ఏ ప్రభుత్వంలోనూ జరగలేదన్న వాస్తవాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నియోజకవర్గంలో రూ.8 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశామని గతంలో ఏ ప్రభుత్వంలోనూ ఇంతలా అభివృద్ధి జరగలేదన్నారు. ఇవికాక ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాల ద్వారా వందల కోట్ల నిధులు లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్లాయన్నారు. కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

నిమ్మనపల్లె : మండలంలోని తవళం గ్రామంలో శ్రీ యోగనేలమల్లేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం ఉదయం భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మంజుల, వైఎస్సార్‌సీపీ నాయకుడు గారబురుజు రమణారెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ, విద్యుత్, భూగర్భగనులు, పర్యావరణశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్‌బాషా, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి హాజరవుతారని వారు పేర్కొన్నారు. శ్రీ నేలమల్లేశ్వరస్వామి ఆలయ గర్భాలయ మండపం నిర్మాణానికి ప్రభుత్వం కోటి రూపాయలు సర్వశ్రేయనిధి(సీజీఎఫ్) నుంచి నిధులు మంజూరు చేసిందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బహుదా మత్స్య సహకార సంఘం ఎన్నిక



నూతన సంఘ ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న సభ్యులు

నిమ్మనపల్లె : బహుదా మత్స్య సహకార సంఘ అధ్యక్షునిగా సి.వెంకటరమణారెడ్డి(మీసాల రమణారెడ్డి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండలంలోని బహుదా ప్రాజెక్ట్ వద్ద మత్స్యశాఖ అభివృద్ధి అధికారి కార్యాలయంలో బహుదా మత్స్య సహకార సంఘ ఎన్నికలు ఎఫ్‌డీఓ సుబ్బ నరసయ్య ఆధ్వర్యంలో జరిగాయి. పీలేరు మత్స్యశాఖ అధికారి మోహనకృష్ణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. బహుదా మత్స్య సహకార సంఘంలోని 24 మంది సభ్యులకు గాను 21 మంది ఎన్నికకు హాజరయ్యారు. వలసపల్లెకు చెందిన సి.వెంకటరమణారెడ్డి అధ్యక్షుడిగాను, ఎర్రప్పగారిపల్లెకు చెందిన పి.రమణప్ప ఉపాధ్యక్షుడుగాను, జి.కొండయ్య, కె.వెంకటరమణ, ఎం.చెన్నప్ప, ఎం.శ్రీరాములు, కె.కృష్ణప్ప, బీరాంసాహెబ్, వెంకటరమణారెడ్డి డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. ఎన్నిక కమిటీకి సభ్యులందరూ చేతులు ఎత్తి ఏకగ్రీవంగా తమ మద్దతు తెలిపారు. ఎన్నిక ప్రక్రియ అనంతరం బహుదా మత్స్య సహకార సంఘ నూతన ఎన్నిక కమిటీ వివరాలతో కూడిన ధ్రువపత్రాన్ని ఎన్నికల అధికారి మోహనకృష్ణ అధ్యక్షుడు సి.వెంకటరమణారెడ్డికి అందజేశారు. ఎన్నికైన కమిటీకి ఐదేళ్ల కాలపరిమితి ఉంటుందని ఎఫ్‌డీఓ సుబ్బనరసయ్య తెలిపారు. మత్స్యశాఖ ద్వారా అందే రాయితీలను సద్వినియోగం చేసుకుని సంఘ సభ్యులు ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు రెడ్డిశేఖర్‌రెడ్డి, సర్పంచ్ చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా నూతన సంవత్సర సంబరాలు



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సబ్ కలెక్టరేట్ క్యాంపు ఆఫీస్‌లో వేడుకల్లో ఆర్డీఓ మురళీ, రెవెన్యూ ఉద్యోగులు

మదనపల్లె : కొత్త సంవత్సరం 2024 ప్రారంభం సందర్భంగా సందడి కనిపించింది. నేతల ఇళ్లలో కోలాహలం నెలకొంది. నాయకులకు కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, విద్యుత్, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్షనేత, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి మదనపల్లె నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం యర్రాతివారిపల్లెలో మంత్రి స్వగృహానికి వారు వెళ్లి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పుష్పగుచ్ఛాలు అందించి, దుశ్శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, పుంగనూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జింకాచలపతి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సీపీ సుబ్బారెడ్డి, నిసార్‌అహ్మద్, ఏపీ కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు, ఏపీఎండీసీ డైరెక్టర్ ఆనందపార్థసారథి, వెలుగుచంద్ర, నిమ్మనపల్లె రమణారెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, టెలికాం బోర్డు మెంబర్ దండాల రవిచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషాని పలువురు ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వశాఖల అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, రామసముద్రం ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పీటీసీ సీహెచ్.రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, నందకుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సీపీ.సుబ్బారెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగప్ప, ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, దండు కరుణాకర్‌రెడ్డి, సదాశివరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గౌడసాని వెంకటరమణ, డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, సిద్దలవేమారెడ్డి, గుండ్లూరు రఫీ, పోతబోలు నాగరాజ, డిష్ రమణ, నీరుగట్టి రమణ, ఇస్మాయిల్, బాస్ పీటీఎం.శివప్రసాద్, మాలమహానాడు యమలా సుదర్శనం, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సీడీపీఓ సుజాత, వెలుగు ఉదయ్‌మోహన్‌రెడ్డి, విజయభారతి సేతు తదితరులు ఉన్నారు.

మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లోని క్యాంపు భవనంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలువురు తహసీల్దార్‌లు, డిప్యూటీ తహసీల్దార్‌లు, ఆర్ఐ, రెవెన్యూ, ప్రభుత్వశాఖల ఉద్యోగులు ఆర్డీఓ ఎం.ఎస్.మురళీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఉద్యోగులందరి సమక్షంలో ఆర్డీఓ మురళీ కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఏఓ శేషయ్య ఆర్డీఓ ఎం.ఎస్.మురళీకి నూతన సంవత్సర కానుకగా మొక్కను అందజేశారు. మదనపల్లె మండల కార్యాలయంలో ఎంపీపీ రెడ్డెమ్మ కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది రెడ్డెమ్మకు బొకేను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భానుప్రసాద్, ఏఓ రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం : రామసముద్రం ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే నవాజ్‌బాషాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, మండల కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భాస్కర్‌గౌడు, సుబ్బారెడ్డి, రాధరెడ్డి, రెడ్డివీరేగౌడు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

సీఎం ఆశయాలు నెరవేరుద్దాం

– పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా పని చేయాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజల సమక్షంలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి, అందరికీ పంచిపెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఉదయం పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సదుంలోని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, దుశ్శాలువతో సన్మానించారు. అలాగే ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి ఎంపి మిథున్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు బొకే అందజేస్తున్న నాయకులు



వాల్మీకిపురం : ఎమ్మెల్యే చింతలకు శుభాకాంక్షలు తెలుపున్న అధికారులు, నాయకులు